## క్లుప్తంగా

### నేడు పెదకాకానిలో 'బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ'

పెదకాకాని: బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం పెదకాకానిలో ఆదివారం ఏర్పాటు చేసినట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ముడియాల మల్లికార్జునరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పాల్గొంటారన్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు.

### స్వచ్ఛరథంపై అవగాహన సదస్సు



గుంటూరు రూరల్: గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, తదితర విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని చేపట్టినట్లు రూరల్ మండలం ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మండలంలోని మల్లవరం గ్రామాలో స్వచ్ఛ రథం కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ప్రజలను కలిసి స్వచ్ఛరథం గురించి వివరిస్తూ ప్రజలు తమ ఇళ్ళలోని పాడిచెత్తను, ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను స్వచ్ఛరథం వద్ద ఇచ్చి నిత్యావసర సరుకులు పొందవచ్చని తెలిపారు. వివిధ ప్రాంతాలకు చెందిన ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల ప్రగతి ఆధారంగా విద్యాబోధన



లింగంగుంటపాలెం(కాకుమాను): ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతి ఆధారంగా విద్యాబోధన చేయాలని ఎంఈఓ కె.ఎఫ్.కెన్నడీ అన్నారు. మండలంలోని లింగంగుంటపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను శనివారం ఎంఈఓ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక విద్యే నేటి విద్యార్థులకు పునాది అని అలాంటి ఎంతో విలువైన విద్యను ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థుల ప్రగతి, ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. హెచ్ఎం శాంతా కుమారి, ఉపాధ్యాయులు ఉన్నారు.

### పీవీ రమణకు సువర్ణ కంకణ ధారణ, గద్దర్ అవార్డు

నగరంపాలెం: ప్రజా వాగ్గేయకారుడు పీవీ రమణకు సువర్ణ కంకణధారణ, గద్దర్ అవార్డు ప్రదానం చేయనున్నట్లు సంస్కృతి(సంగీత, సాహిత్య, నృత్యం, నాటక సంస్థ) వ్యవస్థాపకులు సర్రాజు బాలచందర్, అమరావతి పరిరక్షణ సమితి కన్వీనర్ పీవీ మల్లికార్జునరావు శనివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆగస్టు మూడో తేదీన బ్రాడీపేట 2/7వ అడ్డరోడ్డులోని కొరటాల సమావేశ మందిరంలో నిర్వహించనున్న కార్యక్రమంలో అవార్డు అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, బూర్ల రామాంజనేయులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ, ప్రజాకవి పైడి జయరాజ్ హాజరవుతారని పేర్కొన్నారు.

### నేడు పీఆర్ విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశం

గుంటూరు ఎడ్యుకేషన్: ఏపీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ, ఇంజినీరింగ్ విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర సంఘ సమావేశాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు సంఘం గుంటూరు జిల్లా శాఖ అధ్యక్షుడు సంపత్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్పీ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న సమావేశంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సంఘ సభ్యులు, విశ్రాంత ఉద్యోగులు హాజరు కానున్నట్లు చెప్పారు.

### అలరించిన గాత్ర కచేరి



నగరంపాలెం: స్థానిక బ్రాడీపేటలోని నాగార్జున సాంస్కృతిక కేంద్రం, నాగార్జున సంగీత కళాశాల ఆవరణలో శనివారం రాగమయూరి ఎస్వీ, హాసిని ఎస్వీ గాత్ర కచేరీ నిర్వహించారు. మృదంగంపై కె.వి.రామకృష్ణ (తెనాలి), వయోలిన్‌పై చావలి శ్రీనివాస్(విజయవాడ) చక్కని వాయిద్యాన్ని అందించారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి, జస్టిస్ కె.జి.శంకర్ హాజరై కళాకారులను సత్కరించారు. నాగార్జున స్కూల్ ఆఫ్ మ్యూజిక్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

# సంక్షోభంలో సంక్షేమం

## అధ్వాన స్థితిలో సంక్షేమ వసతి గృహాలు

- బెడ్‌షీట్లు, దుప్పట్లు సరఫరా చేయని సర్కారు
- విద్యార్థులకు అందని కాస్మొటిక్ ఛార్జీలు
- తాగునీటి క్యాన్లు మోసుకొచ్చుకోవాల్సిన దుస్థితి
- నెలల తరబడి విడుదల కాని విద్యార్థుల డైట్ బిల్లులు
- పెండింగ్‌లోనే హాస్టళ్ల అద్దె చెల్లింపులు
- వార్డెన్లుకూ అందని జీతాలు

ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు సంక్షోభ కేంద్రాలుగా మారాయి.. మరుగుదొడ్లు అధ్వానం.. పారిశుద్ధ్యం హీనం.. భోజనం దారుణం.. మెనూ మాయం.. పర్యవేక్షణ శూన్యం. టూకీగా ప్రత్తిపాడు, పొన్నూరు హాస్టళ్లలో ఇదీ దుస్థితి. వైఎస్సార్ సీపీ హయాంలో హాస్టళ్లలో వసతుల కల్పనకు పెద్దపీట వేసి, విద్యార్థుల వెతలు తీర్చగా.. వారు హాయిగా చదువుపై దృష్టి పెట్టి.. ఉన్నతంగా రాణించారు. నేడు కూటమి ప్రభుత్వంలో వసతి గృహాలు కనీస వసతులు లేక కునారిల్లుతుండగా.. విద్యార్థులు కడుపునిండా భోజనం లేక.. అధ్వాన పరిస్థితుల్లో కాలకృత్యాలు తీర్చుకోలేక.. ఎవరికీ చెప్పుకోలేక నరక యాతన పడుతున్నారు.



వట్టిచెరుకూరులో అద్దె పెంకుటింట్లో కొనసాగుతున్న బీసీ బాలుర వసతి గృహం



ప్రత్తిపాడు బీసీ కళాశాల బాలుర వసతి గృహంలో కిటికీకి తలుపులు లేక అట్టలు అడ్డంపెట్టిన దృశ్యం

ప్రత్తిపాడు: సంక్షేమం నిద్రపోతుంది. భావితరాలను తీర్చిదిద్దాల్సిన వసతి గృహాలు వసతుల లేమితో కునారిల్లుతున్నాయి. బీసీ, ఎస్సీ సంక్షేమ వసతి గృహాల్లో అరకొర వసతుల నడుమనే చదువులు కొనసాగుతున్నాయి. మెనూ అమలు ప్రశ్నార్థకంగా ఉండగా, కాస్మొటిక్ ఛార్జీలు సకాలంలో అందక, అద్దె భవనాల్లో కొనసాగుతున్న వసతి గృహాలకు నెలనెలా సకాలంలో అద్దెలను ప్రభుత్వం చెల్లించకపోవడం, హాస్టళ్ల నిర్వహణను గాలికొదిలేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- ప్రత్తిపాడు ఎస్సీ బాలికల వసతిగృహంలో 25 మంది విద్యార్థులు ఉన్నారు. వారికి ఈ విద్యాసంవత్సరంలో ఇప్పటివరకు కాస్మొటిక్ చార్జీలను ప్రభుత్వం చెల్లించలేదు. అదే విధంగా బెడ్‌షీట్లను కూడా అందించని దుస్థితి. దీంతో గత ఏడాది ఇచ్చిన వాటితోనే అడ్జస్ట్ అవ్వాల్సిన పరిస్థితి. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో విద్యార్థులు చలికి అల్లాడుతున్నారు.
- ప్రత్తిపాడు బీసీ కళాశాల బాలుర వసతి గృహం అద్దె భవనంలోనే ఏళ్ల తరబడి సాగుతుంది. ఈ హాస్టల్‌లో 35 మంది విద్యార్థులు ఉంటున్నారు. వీరికి నెలకు రూ. 250 కాస్మొటిక్ ఛార్జీలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వారికి చెల్లించలేదు.
- ప్రత్తిపాడు బీసీ కళాశాల బాలికల వసతి గృహంలో 30 మంది విద్యార్థులున్నారు. వారికి కూడా నెలనెల కాస్మొటిక్ చార్జీలు రూ. 250 చెల్లించాల్సి ఉంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వారికి చెల్లించలేదు. కేవలం కంచాలు, గ్లాసులు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులిపేసుకుంది.

### నో డైట్ బిల్స్.. నో రెంటల్స్..

ప్రత్తిపాడు బీసీ కళాశాల బాలుర, బాలికల వసతి గృహాల్లోని విద్యార్థులకు నెలకు డైట్ చార్జీల కింద ప్రభుత్వం నెలకు రూ. 1600 చెల్లించాలి. కానీ 2024 అక్టోబరు నుంచి ప్రభుత్వం డైట్ బిల్లులు చెల్లించకపోవడంతో వార్డెన్ల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. అప్పులు చేసి మరీ విద్యార్థులకు అన్నం పెట్టాల్సిన దుర్గతి పట్టింది. ఇదిలా ఉంచితే హాస్టళ్లకు చెల్లించాల్సిన అద్దెల బిల్లులు కూడా ఏప్రిల్ నుంచి చెల్లించలేదు. కారణం ప్రత్తిపాడు మండలాన్ని తెనాలి ఏబీసీడబ్ల్యూలో కలపడమే.. వార్డెన్ల జీతాలు కూడా గత కొద్ది నెలలుగా చెల్లించకుండా ప్రభుత్వం సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేసింది.

**వట్టిచెరుకూరులో పెంకుటింటిలో..**

వట్టిచెరుకూరులోని బీసీ బాలుర వసతి గృహానికి సొంత భవనం లేకపోవడంతో ఏళ్ల తరబడి అద్దె పెంకుటింట్లోనే కొనసాగుతుంది. దీంతో విద్యార్థుల వెతలు మాటల్లో చెప్పలేకుండా ఉన్నాయి. వాన వస్తే చలికి వణుకుతూ కొందరు బండలపైనే పడుకోవాల్సిన దుస్థితి చోటుచేసుకుంది. విద్యార్థులకు సరిపడినన్ని మరుగుదొడ్లు లేకపోవడంతో ఆరు బయటనే స్నానాలు చేయాలి. కాలకృత్యాల సమయంలో వారి బాధలు దేవుడికెరుక. ఇక భోజనం చేయాలంటే సమీపంలో ఉన్న చెరువులు, వాటర్ ప్లాంట్‌ల వద్ద నుంచి మంచి నీటి క్యానులు విద్యార్థులే మోసుకొచ్చుకుని గొంతు తడుపుకోవాల్సిన దీన స్థితి. గతంలో ఇదే మండలంలో చెరువు వద్దకు వెళ్లి ఓ హాస్టల్ విద్యార్థి నీటి కుంటలో పడి దుర్మరణం చెందిన ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

## సమస్యల నిలయాలు



పొన్నూరు ఎస్సీ బాలికల హాస్టల్లో కుళ్లిన దోసకాయలను వంటకు వినియోగిస్తున్న వైనం



అధ్వానంగా ఉన్న మరుగు దొడ్డి



హాస్టల్ పరిసరాల్లో ఉన్న చెత్త కుప్పలు

పొన్నూరు: పొన్నూరు పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో సుమారు 90 మంది విద్యార్థినులు ఉంటున్నారు. వారు పలు సమస్యలతో అవస్థలు పడుతున్నారు. పాడైపోయిన కూరగాయలతో తయారు చేసిన కూరలను తినలేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ నెల 3వ తేదీన కలుషిత ఆహారం తిని ముగ్గురు విద్యార్థినులు అస్వస్థతకు గురవడంతో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు జిల్లా అధికారులు విచారణ చేపట్టారు. అయినా హాస్టల్ నిర్వహణలో ఎలాంటి మార్పు రాలేదు. ఇప్పటికీ పాడైన కూరగాయలనే వినియోగిస్తున్నట్లు తెలుస్తుంది. రాత్రి వండిన అన్నం, కూరలను ఉదయం పూట పెడుతున్నారని విద్యార్థులు చెబుతున్నారు. మరుగుదొడ్లలో నీరుపోయే అవకాశం లేక నిల్వ చేరి దుర్వాసన వస్తుందని వాపోతున్నారు. బ్లీచింగ్ చల్లిన దాఖలాలు కనిపించడం లేదు. దీంతో దోమలు విజృంభిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లైట్లు లేని కారణంగా మరుగుదొడ్లు అంధకారంలో ఉంటున్నాయని, అయినా అధికారులు పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. ఆర్వో ప్లాంటు వినియోగంలో లేక విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందడం లేదు. పరిసరాలు చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి అధ్వానంగా దర్శనమిస్తున్నాయి.

## పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యం

**ఎంపీపీ ఇంటూరి పద్మావతి**



సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ ఇంటూరి పద్మావతి, ఎంపీడీఓ శ్రీనివాసరావు

గుంటూరు రూరల్: అల్పపీడనం వల్ల వర్షాలు ఎక్కువగా కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని రూరల్ మండలం మండల పరిషత్ అధ్యక్షురాలు ఇంటూరి పద్మావతి అంజిరెడ్డి తెలిపారు. శనివారం నగరంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రూరల్ మండలం సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. వర్షాలకు దోమలు, ఇతర వ్యాధులు వ్యాపించకుండా పారిశుద్ధ్య సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తగిన చర్యలు చేపట్టాలన్నారు. గత సమావేశంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు తగిన నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని చెప్పారు. ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాల్లో స్వచ్ఛ రథంను ప్రజలు సద్వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజలు తమ వద్దనున్న పొడిచెత్తను, ప్లాస్టిక్‌ను ఇచ్చి నిత్యావసరాలు స్వచ్ఛరథం వద్ద పొందవచ్చన్నారు. మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ అమర వీరులకు ఘననివాళి



కార్గిల్ అమర జవాన్‌లకు నివాళులర్పిస్తున్న కళాశాల సిబ్బంది

కాకుమాను: కార్గిల్ దివస్ సందర్భంగా పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాలలో శనివారం కార్గిల్ అమర వీరులకు నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వీర రాఘవయ్య మాట్లాడుతూ 1999వ సంవత్సరంలో జరిగిన కార్గిల్ యుద్ధంలో అమరులైన 527 మంది భారత జవాన్‌లకు సంతాపంగా కార్గిల్ విజయ్ దివస్‌ను దేశం మొత్తం జరుపుకొంటారని ఆయన తెలిపారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ బలోపేతానికి కృషి

**సంఘం రాష్ట్ర కార్యదర్శి అయ్యప్ప రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న అయ్యప్పరెడ్డి

లక్ష్మీపురం: స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్‌ను బలోపేతం ద్వారానే ఆర్టీసీని రక్షించుకోగలమని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అయ్యప్ప రెడ్డి పేర్కొన్నారు. గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల శనివారం రెండో రోజు ముగిశాయి. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలు కారణంగా ఆర్టీసీకి పెను ప్రమాదం ముంచుకొస్తుందన్నారు. ఈ ప్రమాదాన్ని మొత్తం ఆర్టీసీ కార్మికులకు తెలియజేప్పి కార్మికులను ఐక్య ఉద్యమాలకు సిద్ధం చేయాల్సిన బాధ్యత ఫెడరేషన్ కార్యకర్తలదే అన్నారు. ఆర్టీసీలో కండక్టర్ నియామకాలు చేపట్టరాదని, కొత్త బస్సులు కొనుగోలు చేయరాదని, ఆర్టీసీ స్థలాలను ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పాలని, 2029 నాటికి ఆర్టీసీలో అన్ని విద్యుత్ బస్సులే ఉండాలని ప్రభుత్వాలు చూస్తున్నాయని ఆరోపించారు. సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'మొక్క'వోని ఆశ



ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు సాగు చేసిన పత్తి పంటలో కొన్ని మొక్కలు వాన దెబ్బకు నేలవాలడంతో వాటి స్థానంలో రైతులు మళ్లీ మొక్కలు నాటుతున్నారు. ఈ సారైనా మొక్కలు నిలబడాలి.. ఆశలు చిగురించాలంటూ కోటిదండాలు పెట్టుకుని పడి మొక్కలు నాటుతున్నారు. ప్రత్తిపాడులో శనివారం కనిపించిన దృశ్యమిది. – ప్రత్తిపాడు

## నేత్ర లోపాల నివారణపై రోటరీ క్లబ్ దృష్టి



విద్యార్థినికి కంటి పరీక్షలు

నగరంపాలెం: సృష్టిని వీక్షించే నేత్రాల రక్షణపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ఆదర్శ్ అధ్యక్షురాలు మన్నె అనూరాధ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ఆదర్శ్ ఆధ్వర్యంలో సుదర్శిని కంటి ఆసుపత్రి సహకారంతో శనివారం ఎస్‌వీఎన్ కాలనీ చిన్మయ విద్యాలయ ప్రాంగణంలో విద్యార్థులకు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆధునాతనమైన కంటి వైద్య పరికరాల ద్వారా పరిసర ప్రాంతాల్లోని పాఠశాలల విద్యార్థులకు నేత్ర పరీక్షలు చేశారు. క్లబ్ ఆదర్శ్ కార్యదర్శి నందిపాటి వాణీకుమారి మాట్లాడారు. రోటరీ క్లబ్ ఆదర్శ్ ద్వారా ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయించేందుకు సిద్ధమని సుదర్శిని కంటి ఆసుపత్రి డైరెక్టర్, రోటేరియన్ డాక్టర్ దుర్గా చైతన్య తెలిపారు. శిబిరంలో రొటేరియన్ అశోక, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గుంటూరు మెడికల్: రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ఆదర్శ్ ఆధ్వర్యంలో గుంటూరు జీజీహెచ్‌లోని ప్రసూతి విభాగంలో గర్భిణులకు పౌష్టిక ఆహారం ప్యాకెట్లను శనివారం అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ప్రెసిడెంట్ మన్నే అనురాధ, సెక్రటరీ వాణికుమారి నందిపేట, పాస్ట్ ప్రెసిడెంట్‌లు అశోక బొడ్డపాటి, జై శ్రీ గరికపాటి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ యశస్వి రమణ, ప్రసూతి విభాగ వైద్యులు సమక్షంలో మొత్తం 50 కిట్లు పంపిణీ చేశారు.

## స్మార్ట్ మీటర్ల బిగింపు కుట్రలో భాగమే ..

**సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి**



మాట్లాడుతున్న రమాదేవి

లక్ష్మీపురం: విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే కుట్రలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగిస్తోందని, ఆ ప్రయత్నాన్ని విరమించుకోకుంటే ఆందోళనకు దిగుతామని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి అన్నారు. గుంటూరు బ్రాడిపేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కూటమి నేతలు ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని, ట్రూఅప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు రద్దు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టమని లోకేష్ పాదయాత్రలో చెప్పారని, నేడు స్మార్ట్ మీటర్లు బిగించడం ఏంటని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తగా వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళనలకు సీపీఎం సంపూర్ణ మద్దతు తెలుపుతోందన్నారు. పార్టీ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యుడు సి.హెచ్.బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజధాని నిర్మాణానికి చట్టబద్ధత కల్పించాలని పేర్కొన్నారు. 29 గ్రామాలలోని రాజధానిని అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధి చేయాలని తెలిపారు. ప్రజలకు ఉపాధి కల్పించే చర్యలు చేపట్టాలని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ జిల్లాలో నల్లబర్లీ పొగాకును కేంద్రాలు పెంచి మొత్తం కొనుగోలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, కె.నళినీకాంత్, ఎం.రవి, బూరుగ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు డి.శ్రీనివాసకుమారి, ఎల్.అరుణ, వి.జవహర్‌లాల్, కె.అజయ్‌కుమార్, డి.లక్ష్మీనారాయణ, ఎం.ఎ. చిష్టీ, యు.దుర్గారావు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బాధ్యతల స్వీకరణ

గుంటూరు మెడికల్: బీజేపీ గుంటూరు జిల్లా నూతన జిల్లా పదాధికారులు జిల్లా కార్యవర్గ సభ్యుల బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పలపాటి శ్రీనివాసరాజు, చిగురుపాటి కుమారస్వామి పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన జిల్లా పదాధికారులకు నియామక పత్రాలు అందచేసి శాలువాతో సత్కరించారు. వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో జిల్లాలో పార్టీ నిర్మాణం సంస్థాగత నిర్మాణంపై అందరూ కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రజలకు కనీస అవసరాలు రేషన్ బియ్యం, వృద్ధాప్య, వితంతు పింఛన్, మంచినీరు, మురుగు కాల్వలు వాటి మీద దృష్టి పెట్టి అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జూపూడి రంగరాజు, మకుటం శివ, తమనంపూడి రామకృష్ణారెడ్డి, శనక్కాయల అరుణ, యడ్లపాటి స్వరూపరాణి, ఈదర శ్రీనివాసరెడ్డి, గాజుల వెంకయ్యనాయుడు, నేరెళ్ల మాధవరావు, భీమినేని చంద్రశేఖర్, కొక్కెర శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## రోల్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విద్యార్థుల ప్రతిభ

గుంటూరు ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోల్‌బాల్ అసోసియేషన్ ఇటీవల నిర్వహించిన 7వ రాష్ట్ర సబ్ జూనియర్ రోల్‌బాల్ చాంపియన్‌షిప్‌లో భారతీయ విద్యాభవన్ విద్యార్థులు సత్తా చాటారని పాఠశాల ప్రధాన కార్యదర్శి పి.రామచంద్రరాజు తెలిపారు.

శనివారం కలెక్టర్‌బంగ్లా రోడ్డులోని భారతీయ విద్యాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. రామచంద్రరాజు మాట్లాడుతూ 5వ తరగతి విద్యార్థిని కె.కైవల్యశ్రీ, 7వ తరగతి విద్యార్థి వై.జనీష్ విశ్వసాయి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి బహుమతులు గెలుపొందినట్లు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కోశాధికారి కె.రామ్ సుభాష్, ప్రిన్సిపాల్ హేమాంబ, హెచ్ఎం కృష్ణ ఉషశ్రీ, ఉపాధ్యాయు లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



OFFICE OF THE RECOVERY OFFICER-II
**DEBTS RECOVERY TRIBUNAL**
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam – 530020.

**DEMAND NOTICE**

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

R.P. No.622 of 2016 in OA No.920 of 2016
Union Bank of India (e-Corporation Bank), Main Branch, Behind Hindu College, Guntur District.
Versus
M/s. RSR Milk Diary & others

To
(CDR 1) **M/s. RSR Milk Diary**, rep by its Proprietor Mr. Vennapusa Rama Subba Reddy, S/o Gangireddy, PS No.474/2, 474/3, 474/4, 474/7, Behind Guntur Engineering College, Enamadala Village, Prathipadu Mandal, Guntur District-523285.
(CDR 2) **Mr. Vennapusa Rama Subba Reddy**, S/o Gangireddy, D.No. 3-188, Opp. MW Colony, Koppolu Rural, Ongole Mandal, Prakasam District.
(CDR 3) **Mrs. Addanlu Sujatha**, W/o. Yogeswara Babu, D.No. 7-11-17, Sai Baba Temple, Lewyerpet, Ongole, Prakasam District-523002.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/920/2016** an amount of **Rs.4,84,47,861.50 Ps.** covered under cash credit loan account bearing No. CC/01/150001 of **Rs.1,55,98,493.50 Ps.** along with future interest **@10.40%** p.a. with monthly rests and Term loan account bearing No. TLS/01/150001 of **Rs.3,28,49,368/-** along with future interest @ **10.90%** p.a. with monthly rests w.e.f. **05/10/2016** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **25/02/2025** at **10:30 AM** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

**(Given under my hand and the seal of the Tribunal on this date: 10/12/2024**

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer-II